ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు కొత్త ఢిల్లీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. తమ పరిశోధన , అభివృద్ధి కృషిలో స్టార్టప్‌లను చేర్చుకునే అవకాశాన్ని కనుగొనాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ DRDOని కోరారు.
3. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఖైదీల కుల ఆధారిత వివక్ష సమస్యను పరిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ-2016 ఆదర్శ ఖైదీ నియమావళిని, 2023మోడల్ కారాగారాలు, కరెక్షనల్ సర్వీసెస్ చట్టాన్ని సవరించింది.
4. ఒడిశా గవర్నరుగా నూతన బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ కంభంపాటి హరిబాబుకు మిజోరం వీడ్కోలు పలికింది.

---------

## EVE. PM- DELHI PROJECTS ( WITH VC)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు కొత్త ఢిల్లీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. దేశ రాజధానిలోని అశోక్ విహార్‌లో జెజె క్లస్టర్ల నివాసితుల కోసం కొత్తగా నిర్మించిన సుమారు 1700 ఫ్లాట్‌లను ఆయన ప్రారంభిస్తారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి తాళంచెవులను కూడా అందజేస్తారు. కొత్తగా నిర్మించిన ఫ్లాట్‌ల

ప్రారంభోత్సవం ఢిల్లీ అభివృద్ధి ప్రాధికార సంస్థ ద్వారా నిర్మించిన రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కు గుర్తుగా చెప్పవచ్చు. JJ క్లస్టర్‌ల నివాసితులకు సరైన, సౌకర్యాలతో కూడిన మెరుగైన , ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా ఉంది. ఢిల్లీ యూనివర్సిటీలో 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన మూడు కొత్త ప్రాజెక్టులకు నరేంద్రమోదీ శంకుస్థాపన చేస్తారు. నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలో వీర్ సావర్కర్ కళాశాలకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ఢిల్లీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్ ఆకాశవాణి న్యూస్ తో మాట్లాడుతూ, తూర్పు ఢిల్లీలోని సూరజ్‌మల్ విహార్‌లోని తూర్పు క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్ , ద్వారకలోని వెస్ట్రన్ క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్‌కు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## PREZ - GOLDEN JUBILEE CELEBRATION

బెంగళూరులో రేపు జరిగే నిమ్హాన్స్ స్వర్ణోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కొత్త సైకియాట్రీ బ్లాక్, సెంట్రల్ లాబొరేటరీ కాంప్లెక్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. అధునాతన 3T MRI స్కానర్ , DSA యంత్రాన్ని రాష్ట్రపతి దేశానికి అంకితం చేయనున్నారు. రేపు సాయంత్రం, ఉత్తర కర్ణాటకలోని బెలగావిలో అత్యాధునిక క్యాన్సర్ ఆసుపత్రిని కూడా రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, ప్రహ్లాద్ జోషి, ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

## PRE BUDGET

రానున్న కేంద్ర ఆర్థిక బడ్జెట్ 2025-26కి సంబంధించి ఆర్థిక రంగంలో పెట్టుబడిదారీ సంస్థలతో ఏడవ ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల సమావేశం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ కార్యదర్శి, డీఐపీఏఎం

కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శులు, ముఖ్య ఆర్థిక సలహాదారు పాల్గొన్నారు. అంతకుముందు సీతారామన్ - రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, పరిశ్రమ ప్రతినిధులు, ఆరోగ్య, విద్యా రంగాలు, వివిధ రైతు సంఘాలు, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్తలతో ప్రీ-బడ్జెట్ సంప్రదింపుల సమావేశం జరిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

NSD

**RAJNATH-DRDO FOUNDATION DAY**

తమ పరిశోధన , అభివృద్ధి కృషిలో స్టార్టప్‌లను చేర్చుకునే అవకాశాన్ని కనుగొనాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ DRDOని కోరారు. ఈరోజు కొత్త ఢిల్లీలో జరిగిన పరిశోధనాభివృద్ధి సంస్థ 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ - విలువైన ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవడాన్నిDRDO ప్రోత్సహిస్తుందని, వినూత్న సాంకేతికతలతో భారత రక్షణ రంగానికి అవకాశం కల్పిస్తుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. సాయుధ దళాలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడం ద్వారా దేశంలోని స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తున్నందుకు DRDOని ఆయన అభినందించారు. 2025ని సంస్కరణల సంవత్సరంగా ప్రకటించడం గురించి మాట్లాడుతూ, లక్ష్యాలను సాధించడంలో DRDO కీలక పాత్ర పోషిస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

- ఎన్ ఎస్ డి

**PM - ORLEANS ATTACK**

న్యూ ఓర్లీన్స్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి బాధితులకు భారతదేశం సంతాపం తెలుపుతోందని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ ప్రధానమంత్రి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సామాజిక మాధ్యమం వేదికగా తెలియచేశారు.

## PM - PADMANABHAN

ఈరోజు మన్నతు పద్మనాభన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  నివాళులు అర్పించారు. పద్మనాభన్  నిజమైన దూరదృష్టి గల గొప్ప వ్యక్తి అని , సామాజిక మాధ్యమ వేదికలో కొనియాడారు. మన్నతు పద్మనాభన్ సమాజాన్ని ఉద్ధరించడానికి, మహిళలకు సాధికారత కల్పించడానికి, ప్రజల కష్టాలను తొలగించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని పేర్కొన్నారు.

- ఎన్ ఎస్ డి

## EVE. AMIT SHAH-BOOK RELEASE

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమక్షంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు కొత్త ఢిల్లీలో 'జమ్మూ కాశ్మీర్ అండ్ లడఖ్: త్రూ ది ఏజ్' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఏడు విభాగాలలో ఈ పుస్తకం ముద్రితమైంది. మూడు వేల సంవత్సరాలకు పైగా ఆ ప్రాంత చరిత్రను ఈ పుస్తకం అందిస్తోంది. కాగా హిందీ, ఆంగ్లంలో ప్రచురించబడిన ఈ పుస్తకం నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా , భారత చారిత్రక పరిశోధనా మండలి సంయుక్త కృషి వల్ల ముద్రితమైంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, ఈ పుస్తకంలో అన్ని అంశాలను వివరంగా పేర్కొన్నట్లు తెలిపారు. పురాతన దేవాలయాల శిథిలాల కళలు - కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని నిరూపిస్తున్నాయని అన్నారు. నేపాల్ నుండి ఆఫ్ఘనిస్తాన్ వరకు సాగిన బౌద్ధ యాత్రలో కాశ్మీర్ కూడా ఒక సమగ్ర భాగమని షా వివరించారు. బౌద్ధమతం నుండి, కూల్చివేసిన దేవాలయాల వరకు, ఆ కాలంలో సంస్కృతం వాడకం, మహారాజా రంజిత్ సింగ్ పాలన, డోగ్రా పాలన , తదితర అన్ని చారిత్రక విశేషాలు  ఈ పుస్తకంలో పొందుపరిచారని అమిత్ షా వివరించారు.

- ఎన్ ఎస్ డి

## HOME AFFAIRS-PRISON MANUAL

సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఖైదీల కుల ఆధారిత వివక్ష సమస్యను పరిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2016 ఆదర్శ  ఖైదీ నియమావళిని, 2023మోడల్

కారాగారాలు, కరెక్షనల్ సర్వీసెస్ చట్టాన్ని సవరించింది. కొత్త మాన్యువల్ ప్రకారం, జైలు అధికారులు ఇప్పుడు కుల ఆధారిత వివక్ష, వర్గీకరణ, విభజనను ఖచ్చితంగా నిషేధించాలి. వివక్ష లేదని నిర్ధారించడానికి మంత్రిత్వ శాఖ హబిచ్యువల్ అఫెండర్ అంటే "నేరాలకు అలవాటు పడ్డ నేరస్థుడు" అనే పదానికి ప్రస్తుత నిర్వచనాన్ని సవరించింది. జైళ్లలో కుల ఆధారిత వివక్షను పరిష్కరించడానికి తమ జైలు మాన్యువళ్ళు, నిబంధనలను సవరించాలని గత ఏడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రాలను ఆదేశించింది.

- ఎన్ ఎస్ డి

**REVISED ODISHA - GOVERNOR**

ఒడిశా గవర్నర్ గా నూతన బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ కంభంపాటి హరిబాబుకు మిజోరం వీడ్కోలు పలికింది. రాష్ట్ర రాజధాని ఐజ్వాల్ కు దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న లెంగ్ పూ విమానాశ్రయం వద్ద ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధ వీడ్కోలు నిర్వహించారు. డాక్టర్ హరిబాబు మిజోరం గవర్నర్ గా 3 సంవత్సరాల 5 మాసాలకు పైగా సేవలందించారు. 2021 జులై 21న ఆయన మిజోరం 22వ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. మిజోరంలో తనకు లభించిన ఆత్మీయత, మర్యాదలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో తన అనుభవాలను హరిబాబు గుర్తు చేసుకుంటూ – రాష్ట్ర శాసనసభా కార్యకలాపాల నిర్మాణాత్మక వాతావరణాన్ని, శాంతియుత ఎన్నికల నిర్వహణను శ్లాఘించారు. మిజోరం పట్ల తనకు గల గాఢమైన ప్రేమానురాగాలను తెలుపుతూ రాష్ట్ర భవిష్యత్తు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. సంపూర్ణ రాష్ట్రాభివృద్ధికి గవర్నర్ అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కాగా మిజోరం 23వ గవర్నర్ గా విశ్రాంత జనరల్ విజయ్ కుమార్ సింగ్ ఈ నెల 9వ తేదీ ఐజ్వాల్ లో ప్రమాణ స్వీకారం చేస్తారు.

- ఎన్ ఎస్ డి

## MAMATA - ADMINISTRATIVE MEETING

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలోని నబన్నాలో ఈరోజు పరిపాలనా సమావేశం జరిగింది. వివిధ చోట్ల ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని, లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని మమతా బెనర్జీ కోరారు. ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణలపై విచారణకు హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో కమిటీ వేయనున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## TELECOMMUNICATION - MAHA KUMBH MELA

ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్ లో  జరిగే మహా కుంభమేళా 2025 కోసం లక్షలాది మంది భక్తులు, సందర్శకులకు నిరంతరం కమ్యూనికేషన్ ఉండేలా టెలికమ్యూనికేషన్స్ విభాగం గణనీయమైన సన్నాహాలు చేసింది. ప్రయాగ్ రాజ్ నగరంలో, మేళా ప్రాంతం అంతటా అధునాతన సాంకేతికతను, నెట్వర్క్లను ఆప్టిమైజ్ చేయాలని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను ఆదేశించినట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రయాగ్రాజ్ నగరం అంతటా 126 కిలోమీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ను ఏర్పాటు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

- ఎన్ ఎస్ డి

## PREZ - GOLDEN JUBILEE CELEBRATION

బెంగళూరులో రేపు జరిగే నిమ్హాన్స్ స్వర్ణోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కొత్త సైకియాట్రీ బ్లాక్, సెంట్రల్ లాబొరేటరీ కాంప్లెక్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్రపతి అధునాతన 3T MRI స్కానర్, DSA యంత్రాన్ని దేశానికి అంకితం చేయనున్నారు. రేపు సాయంత్రం, ఉత్తర కర్ణాటకలోని

బెలగావిలో అత్యాధునిక క్యాన్సర్ ఆసుపత్రిని కూడా రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, ప్రహ్లాద్ జోషి, ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

**PREZ - GOLDEN JUBILEE CELEBRATION**

President of India Droupadi Murmu will be the Chief Guest at the commemoration of the Golden Jubilee celebration of NIMHANS in Bengaluru tomorrow. To mark the occasion, the President will inaugurate a new Psychiatry block, Central Laboratory complex and hostel building. She will be dedicating to the nation the advanced 3T MRI scanner and DSA machine. The MRI scanner is AI enabled that will provide images of the brain helping early diagnosis. The DSA machine will help detect the magnitude of brain damage through 3D rotational angiography. Later in the day tomorrow, the President is also inaugurating a state of the art Cancer hospital in Belagavi in North Karnataka. Governor Thawarchand Gehlot, Union Ministers J P Nadda and Prahlad Joshi and other dignitaries will be present on these occasions.

**PM - ORLEANS ATTACK**

Prime Minister Narendra Modi has strongly condemned the cowardly terrorist attack in New Orleans. In a social media post, Mr Modi said, India's thoughts and prayers are with the victims and their families.

**TELECOMMUNICATION - MAHA KUMBH MELA**

The Department of Telecommunications has made significant preparations to ensure seamless communication for millions of devotees and visitors for the Maha Kumbh Mela 2025 at Prayagraj, Uttar Pradesh. Communications Ministry said, the telecom service providers have been instructed to deploy advanced technology and optimise networks across the city and Mela area in Prayagraj. The Ministry said, 126 kilometer of optical

fibre has been laid throughout the Prayagraj city. In addition, 328 new towers have been installed and 575 new Base Transceiver Stations have been deployed to ensure robust and uninterrupted connectivity in the city. The MahaKumbh Mela is a significant pilgrimage that attracts crores of people from all over the world to Prayagraj.

**EVE. AMIT SHAH-BOOK RELEASE**

Union Home Minister Amit Shah today released a book titled 'Jammu Kashmir and Ladakh: Through the Ages' in New Delhi in the presence of Union Education Minister Dharmendra Pradhan. The book presented in seven sections covers over three thousand years of the region's history. Published in Hindi and English, this book is the result of collaborative efforts of the National Book Trust India, and the Indian Council of Historical Research. In his address, Mr Shah said, the book presents all factors in detail. He said, the art in the ruins of old temples proves that Kashmir is a part of India only. Mr Shah said, Kashmir is also an integrated part of the Buddhist journey that went from Nepal to Afghanistan. He said, all the history from Buddhism, to demolished temples, use of Sanskrit, rule of Maharaja Ranjit Singh, to Dogra reign, to the mistakes made after 1947 and to their rectification, is included in this book.

**RAJNATH-DRDO FOUNDATION DAY**

Union Defense Minister Rajnath Singh called upon DRDO to explore the possibility of including start-ups in its Research and Development efforts. Addressing the 67th Foundation Day of Defence Research and Development Organisation(DRDO) in New Delhi today, Mr. Singh said that it will promote valuable exchange of ideas and provide an opportunity for the Indian defence sector to come out with innovative technologies. He commended DRDO for developing the indigenous capabilities of the country by equipping the Armed Forces with state-of-the-art technologies. He appreciated the efforts of DRDO towards increasing the collaboration with the private sector, including

providing its technologies and free access to its patents. Speaking of 2025 bèing declared as the Year of Reforms, Mr. Singh asserted that DRDO will play a crucial role in achieving the set of objectives. He called upon the organization to continue moving ahead in sync with the rapidly-evolving technological ecosystem. The Defence Minister urged the scientists to keep an eye on the products and processes being adopted by the technologically-advanced countries, and develop niche technologies. It will strengthen with an aim to make DRDO one of the strongest Reseach and Development Organisation in the world

**EVE. PM- DELHI PROJECTS ( WITH VC)**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple development projects in Delhi tomorrow. He will inaugurate the around 1700 newly constructed flats for the dwellers of JJ clusters and also hand over keys to eligible beneficiaries in Ashok Vihar, in the national capital. The inauguration of newly constructed flats will mark the completion of the second successful In-Situ Slum Rehabilitation Project by the Delhi Development Authority. The project is aimed at providing the residents of the JJ clusters with a better and healthier living environment equipped with proper amenities and facilities.

**A report**

***In the city, Prime Minister Modi will inaugurate two urban redevelopment projects- the World Trade Centre at Nauroji Nagar and the General Pool Residential Accommodation (GPRA) Type-II Quarters at Sarojini Nagar. The World Trade Centre has transformed the area by replacing over 600 dilapidated quarters with state-of-the-art commercial towers, offering around 34 lakh square feet of premium commercial space with advanced amenities. The project incorporates green building practices, with provisions such as a zero-discharge concept, solar energy generation and rainwater harvesting systems. The GPRA Quarters includes 28 towers that house over two thousand five hundred residential units, offering modern amenities and***

***efficient use of space. Besides, the Prime Minister will also inaugurate the Central Board of Secondary Education's Integrated Office Complex at Dwarka built at around  300 crore rupees. It includes offices, auditorium, advanced data center, comprehensive water management system among others. Suparna Saikia, Akashvani News, Delhi.***

Mr. Modi will also  lay the foundation stone of three new projects in Delhi University worth over  600 crore rupees.   He will lay the foundation stone of Veer Savarkar College at Roshanpura, Najafgarh. Talking to Akashvani News Delhi University Vice Chancellor Prof. Yogesh Singh said the Prime Minister  will  lay  the foundation of an academic block in the Eastern Campus at Surajmal Vihar in East Delhi and an academic block in the Western Campus at Dwarka.

**HOME AFFAIRS-PRISON MANUAL**

The Ministry of Home Affairs has amended the model Prison Manual, 2016 and the Model Prisons and Correctional Services Act, 2023, to address the issue of caste-based discrimination of the inmates in compliance with a Supreme Court verdict. According to the new manual, prison authorities must now strictly prohibit caste-based discrimination, classification, and segregation. The ministry replaced the existing definition of "habitual offender" to ensure that there is no discrimination. In October last year, the Supreme Court had directed the Union Government and states to revise their prison manuals and rules to address caste-based discrimination in prisons.

**PM - PADMANABHAN**

Prime Minister Narendra Modi today remembered Sri Mannathu Padmanabhan on his birth anniversary. In a social media post, Mr Modi lauded him as a true visionary, who made relentless efforts to uplift society, empower women and remove human suffering. Prime Minister said, Sri Padmanabhan's emphasis on education and learning was also noteworthy.

**MAMATA - ADMINISTRATIVE MEETING**

West Bengal Chief Minister Mamata Banerjee today chaired an administrative meeting at Nabanna, the state secretariat. She expressed her anguish over the illegal encroachment of government lands in various places. Mamata Banerjee asked the district administrations to be strict on the issue otherwise action would be taken against the concerned officials. She said that a committee would be formed headed by the home secretary to inquire into the issue of illegal encroachment of the government lands. Expressing concern over many false accounts in the cooperative banks in the State, Mamta Banerjee said that those accounts would be enquired into and the money would be confiscated. She also asked the officials to strictly implement various welfare schemes of the state government.

**REVISED ODISHA - GOVERNOR**

Mizoram bid farewell to outgoing Governor Dr Hari Babu Kambhampati today as he proceeded to take up the new role as the Governor of Odisha. A ceremonial send-off function hosted by Chief Minister Lalduhoma was organized at Lengpui Airport, about 30 Kms from the State capital Aizawl. Dr Kambhampati served as the Governor of Mizoram for over **three years and five months**. He was sworn-in as the 22nd Governor of Mizoram on July 21, 2021. In the ceremonial send-off function, Dr. Kambhampati expressed his gratitude for the warm hospitality and affection he received during his tenure in Mizoram. Reflecting on his experiences here in the State, he applauded the constructive atmosphere of the State’s Legislative Assembly proceedings and the peaceful electioneering in the State. Dr. Kambhampati expressed his deep attachment to Mizoram and conveyed his best wishes for the State's future.Chief Minister Pu Lalduhoma thanked the outgoing Governor for his contributions for the overall development of the State. General (Retd) Vijay Kumar Singh is likely to be sworn-in as Mizoram's 23rd Governor at Raj Bhavan in Aizawl on the 9th of this month.